మార్పులను తెచ్చుటకు అధికారమును ఒక మనుష్యునికి గాని, ఒక ప్రత్యేక సభకు గాని ఆయన ఇయ్యలేదు. అందువలన ఆయా మత శాఖలలోయున్న మీరు అనుసరించుచున్న బోధ, ఆచారములు ఏ అధికారమువలన వచ్చినవి? అని ప్రశ్నించండి. మనుష్యులు ప్రవేశ పెట్టిన సిద్ధాంతములు, ఆచారములు, నామములు మీరు కనుగొనిన యెడల తప్పక వాటిని తిరస్కరించండి. బైబిలునొద్దకు వచ్చి దేవుని వాక్యమేమి చెప్పుచున్నదో దానినిబట్టి నడుచుకొనండి. ఏలయనగా అంత్యదినమందు మానవకల్పిత సిద్ధాంతములు, ఆచారములనుబట్టి గాక క్రీస్తు వాక్యమునుబట్టి మనకు తీర్పు జరుగును. యేసు ఇట్లు చెప్పు చున్నాడు: "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48). నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడవలెనని కోరుచున్నయెడల బైబిలు గ్రంథమును తప్పక అనుసరించుము (ప్రక 20:15).

---

# మానవులందరు యెందుకు మృతి బొందవలెను?

**(*Why must all men die?*)**

—W. A. బ్రాడ్ ఫీల్డ్

"మనుష్యునిద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను" (1 కొరింథి 15:21).

**A. మరణము అనగా నేమి?**

1. మరణమనగా వెడలిపోవుట (1 తిమోతి 4:6).
2. అది యొక ఎడబాటు (యాకోబు 2:26).
3. అది యొక విడుదల (2 కొరింథి 5:1).

4. అది యొక విశ్రాంతి (ప్రకటన 14:13).
5. అది యొక నిద్ర (యోహాను 11:11).
6. అది నివాసమునకు వెళ్ళుట (యోహాను 14:1-4).

B. మరణమును వర్ణించుట కుపయోగించిన పదములు :—
1. మరణ మొక కోత యంత్రముగా చెప్పబడినది (కీర్తనలు 90 : 6).
2. అది యొక భయంకరమైనగు రాజువంటిది (యోబు 18:14).
3. అది నేతగాని దారపు కత్తిరింపుగా యున్నది (యెషయా 38 : 12).
4. అది నిలువక పారిపోవు నీడ (యోబు 14 : 2).
5. అది మంటిలో పండుకొనుట వంటిది (యోబు 9 : 21).
6. అది గడ్డిపువ్వు వంటిది (1 పేతురు 1 : 24).
7. మరణము మానవుని చివరి శత్రువు (1 కొరింథి 15:26).
8. అది పాండుర వర్ణముగల ఒక గుఱ్ఱముపై కూర్చున్నవాడు (ప్రకటన 6 : 8).

C. ఈ జీవితము క్షణభంగురము :—
1. జీవితమనగా కొద్ది దినములు (యోబు 14 : 1).
2. అది యొక నిద్ర (కీర్తనలు 90 : 5).
3. అది యొక పువ్వు వంటిది (కీర్తనలు 103 : 15).
4. అది గడ్డి వంటిది (యెషయా 40 : 6).
5. అది మాయమై పోవు ఆవిరి (యాకోబు 4 : 14).

D. ఎవరును తప్పించుకొనలేని ఐదు వాస్తవములు :—
1. మనము జీవించవలెను (రోమా 14 : 7).
2. మనము మరణించవలెను (హెబ్రీ 9 : 27).
3. మనము మృతులలో నుండి లేపబడవలెను (యోహాను 5 : 28, 29).

4. మనము తీర్పులో నిలువబడవలెను (2 కొరింథి 5 : 10).
5. మనము నిత్యము వేరొకచోట జీవింపవలెను (మత్తయి 25 : 46).

E. మానవుడు ఎందుకు మరణించవలెను ?

1. అది పాపము యొక్క పర్యవసానము (రోమా 5 : 12). "ఒక మనుష్యునిద్వారా పాపమును, పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెను."
2. అది దైవిక నియమము (హెబ్రీ 9 : 27). "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను."
3. ఇది అంతము కాదుగాని అంతమగుటకు ఒక సాధనము ఒక అభివృద్ధి మార్గము, పరలోక నివాసములో జీవించుటకు ఒక తరుణము (యోహాను 14:1-4).

మానవుడు మరణమును తప్పించుకొనలేడు.

F. మరణము సహజముగా ఎందుకు భయంకరమైనది ?

1. ఇది గుప్తపరచబడిన ఒక సాహసము.
2. ఇది అనుభవములేని ఏకాంత ప్రయాణము (కీర్తనలు 23:4).
3. ప్రజలను వస్తువులను స్నేహించుటవలన యిది భయంకరమైనది.
4. ఇది పాపమువలనైన ముల్లు (1 కొరింథి 15:56).

G. క్రైస్తవుడు మృత్యుభీతి నొందరాదు.

1. మరణదినము మేలు (ప్రసంగి 7:1).
2. మరణమైతే లాభము (ఫిలిప్పీ 1:21).

3. మృతులు ధన్యులు (ప్రకటన 14:13).
4. పరిశుద్ధుని మృతి విలువైనది (కీర్తనలు 116:15)
5. క్రైస్తవునికి నిరీక్షణ యున్నది (1 థెస్స 4:13-18).

H. క్రైస్తవుని విజయ మేమిటి ?

1. క్రీస్తుద్వారా మరణభీతిని జయించియున్నాము (1 కొరింథీ 15:51-58).
2. ఆయన మరణమునుండి తిరిగి లేచుటద్వారా ఎత్తబడి యున్నామను వాగ్దానము కలిగి యున్నాము (1 థెస్స 4:14).
3. మరణముపై యున్న ఈ విజయోత్సవ నిరీక్షణ క్రైస్తవునికి చెప్ప నశక్యమైన ఆనందము కలిగించుచున్నది (ఫిలిప్పీ 4:4).

I. మరణము కొరకు మానవు డెట్లు సిద్ధపడవలెను ?

1. దేవుని యొక్క ప్రేమను, కృపను, దయను స్వీకరించుము (యోహాను 3:16; 2 పేతురు 3:9; హెబ్రీ 2:9).
2 క్రీస్తు సువార్తకు విధేయత చూపుము (2 థెస్స 1:7-9; రోమా 1:16).

(a) విశ్వసించుటకు గల వాస్తవములు (1 కొరింథీ 15 : 1-4).
క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములు.

(b) లోబడుటకు గల ఆజ్ఞలు (అపొ. కా. 2:38).
విశ్వసించి, మారుమనస్సు నొంది బాప్తిస్మము పొందుము.

(c) ఆనందించుటకు గల వాగ్దానములు (అపొ. కా. 2:38).
పాపవిముక్తి, పరిశుద్ధాత్మ వరము, పరలోక నిరీక్షణ.

3. నమ్మకమైన క్రైస్తవ జీవితము జీవించుము (ప్రకటన 2:10; తీతు 2:11, 12).

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.